క్లుప్తంగా

త్వరలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం



ఎల్లారెడ్డి: ప్రభుత్వాస్పత్రిలో 15 రోజుల్లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెల్లడించారు. గురువారం ఆయన ఆస్పత్రిలో ఏర్పాటు చేయనున్న డయాలసిస్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను మంత్రి హరీశ్‌రావు అదే రోజు ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా ఎల్లారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.

అర్హులందరికీ పౌష్టికాహారం అందాలి



పిట్లం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారం అర్హులైన చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించాలని ఎంపీపీ కవిత సిబ్బందికు సూచించారు. గురువారం ఆమె మండలంలోని బ్రహ్మణపల్లి అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించిన అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎంపీపీ వెంట ఎంపీడీవో వేంకటేశ్వర్లు ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?



పెద్దకొడప్‌గల్: మండల కేంద్రం నుండి పెద్దదేవిసింగ్ తండా, సితారాం తండా, కుబ్యానయక్ తండాలకు వెళ్లే దారిపై ఉన్న బ్రిడ్జి కూలిపోయి రెండేళ్లనా వాటి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతున్నట్లు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు పాలకులు చెబుతున్నా పనులు మాత్రం ప్రారంభించడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాటిన విత్తనాలన్నీ మొలకెత్తాలి



కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని గురువారం ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించారు. నాటిన విత్తనాలు మొలకెత్తేలా తగిన చర్యలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో మలహరి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, మెప్మా ఆర్పీ స్వరూప, గ్రామ కార్యదర్శి సుమేధ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

సమస్యలపై స్పందించాలి



భిక్కనూరు: పేదల సమస్యలపై వెంటనే స్పందించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ప్రేమ్‌కుమార్‌ను గురువారం కాంగ్రెస్ నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తాటిపాముల లింబాద్రి, కిసాన్ మండల విభాగం కార్యదర్శి కల్లూరి సిద్ద రాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ



రాజంపేట: మండలంలోని ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరె క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిద్దేశ్వర్ ఐడీ కార్డు, టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అంకం శ్యాంరావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగు.. జీవితాల్లో వెలుగు



రామారెడ్డిలో అదనపు కలెక్టర్ వెకంటేష్ ధోత్రే



బీబీపేటలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్

- జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం
- కంటి పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు
- కేంద్రాలకు తరలివచ్చిన ప్రజలు
- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారుల పిలుపు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల గురువారం కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేంద్రాలకు చికిత్స నిమిత్తం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. స్పీకర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కంటిచూపు లేని జీవితం అంధకారం అని అందుకే జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడే కంటి పరీక్షలు చేయించుకున్నారు. బిచ్కుంద మండలం పుల్కల్‌లో కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మండల కేంద్రమైన బీబీపేటలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. డోంగ్లీలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే జాజాల సురేందర్ కంటి పరీక్షలు చేయించుకొని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శోభారాణి ఎమ్మెల్యేకి కంటి అద్దాలు అందజేశారు. రామారెడ్డి మండల కేంద్రంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెకంటేష్ ధోత్రే కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. బీర్కూర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ సూర్య శ్రీ తనిఖీ చేశారు.



బాన్సువాడలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పక్కన కలెక్టర్ జితేష్ వి పాటిల్



భిక్కనూరు మండలం అంతంపల్లిలో..



రాఘవపూర్‌లో..



ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే సురేందర్..



కామారెడ్డిలో..



మాచారెడ్డి మండలం ఫరీదుపేటలో..



దోమకొండలో..



భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డిలో..



అచ్చంపేటలో..



జుక్కల్‌లో..



లింగంపేట మండలం మోతెలో అద్దాల పంపిణీ



తాడ్వాయిలో..



ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామంలో..



బీర్కూర్‌లో..



బాన్సువాడ మండలం బోర్లంలో..

వరికి ప్రత్యామ్నాయం ఆయిల్‌పాం



మాట్లాడుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి



ఎరువు వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

నిజాంసాగర్(జుక్కల్): వరికి ప్రత్యామ్నయంగా ఆయిల్ పాం సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రాత్సహిస్తోందని జిల్లా హర్టికల్చర్ అధికారి విజయబాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అచ్చంపేట గ్రామ రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 800 ఎకరాల్లో ఆయిల్ పాం సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికి 500 ఎకరాల్లో సాగు కోసం ఆయిల్‌పాం మొక్కలను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ పంట సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందజేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వర్, తహసీల్దార్ నారాయణ, ఎంపీవో అబ్బాగౌడ్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో లాభాలు

మద్నూర్: జొన్న పంటకు ఆశించిన కత్తెర పురుగు నివారణకు సకాలంలో క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు సూచించారు. మండలంలోని చిన్న ఎక్లార శివారులో జొన్న, మినుము, శనగ పంటలను పరిశీలించారు. రైతులు ప్రతి యేడు పంట మార్పిడి విధానాన్ని అవలంభిస్తే అధిక దిగుబడితో పాటు తెగుళ్ల బాధ నుంచి ఉపసమనం పొందవచ్చన్నారు. కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజయేట్ లేదా క్లోరాంట్రినిప్రోల్ మందును 0.4 మిల్లీ గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట ఏఈవో నాందేవ్, సతీష్, రైతులు రాజు పటేల్, ప్రకాశ్, బస్వరాజ్ ఉన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని గోర్గల్‌లో సాగు చేసిన వరి పంటను క్లస్టర్ ఏఈవో రేణుక పరిశీలించారు. మొగి పురుగు నివారణకు మందులను పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

జీవన ఎరువుతో అధిక దిగుబడి

కామారెడ్డి రూరల్: జీవన ఎరువు వాడితే అధిక దిగుబడి వస్తుందని కామారెడ్డి ఏడీఏ అపర్ణ సూచించారు. మండలంలోని ఉగ్రవాయి, క్యాసంపల్లిలో ఎరువు వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి, ఇతర పంటలలో ఎకరాకు 2 కిలోల ఘన జీవన ఎరువు లేదా 200 మిల్లీ మీటర్ల ద్రవ జీవన ఎరువును 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిలో వెదజల్లాలని తెలిపారు. నేలలో తేమ ఉన్నపుడు వాటిని చల్లితే మంచి ఫలితం ఉంటుందని సూచించారు. వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఈవో బాలకిషన్ రైతులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి



నస్రుల్లాబాద్(బీర్కూర్): సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా పశువైద్యాధికారి భరత్ సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన స్థానికంగా ఉన్న పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి మందుల స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్‌లో మేక సంతోస్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన ఒడ్డెపల్లి యూత్ సభ్యులకు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజా గౌడ్, ఎంపీపీ రఘు, నాయకులు ద్రోణ వల్లి సతీష్, సందీప్ పటేల్ పాల్గొన్నారు.



తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు



పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలో తాగునీటి పైపు లైన్ లీకేజీ అవుతుండటంతో సర్పంచ్ తిర్మల్‌రెడ్డి వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేయించారు. గ్రామంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ కోరారు.

22న మహిళలకు ఆరోగ్య పరీక్షలు

కామారెడ్డి అర్బన్: నిర్మల మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22న స్థానిక సాందీపని కళాశాలలో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. నామమాత్రం రుసుంతో పరీక్షలు చేయించుకోవచ్చన్నారు.

ఆధ్యాత్మికం

మార్కండేయ ఉత్సవ విగ్రహం ఊరేగింపు



బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ గ్రామంలో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. విగ్రహదాత బాన్సువాడకు చెందిన గోంట్యాల బాలక్రిష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య, రాజయ్య, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, సామల రఘు, చిరంజీవి, కాశీరాం, పండరి తదితరులు పాల్గొన్నారు.

పండరీపూర్‌కు పాదయాత్ర



పిట్లం: గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన భక్తులు మహారాష్ట్రలోని పండరిపూర్ పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. వారికి గురువారం పిట్లంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని వడ్లం గ్రామ భజన బృందం సభ్యులు పండల్పూర్‌కు పాదయాత్రగా బయలు దేరారు. పతి ఏటా మల్లూర్ గంగారాం మహరాజ్ ఆధ్వర్యంలో చిన్నకొడప్‌గల్ రామేశ్వర ఆలయం నుంచి పంల్పూర్‌కు భక్తులు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.

భగవంతుడి సేవలో తరించాలి



ఎల్లారెడ్డిరూరల్: భక్తులు ఎల్లవేళలా భగవంతుడి సేవలో తరించాలని తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి సరస్వతి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని రుక్మిణి- పాండురంగ స్వామి ఆలయంలో సహస్ర కలషాలతో అమ్మవారికి కొబ్బరి నీళ్లతో అభిషేకాలను నిర్వహించారు.

ప్రకృతి రమణీయం.. భీమేశ్వరాలయం



భీమేశ్వరాలయం, ఇన్‌సెట్‌లో స్వయంభూలింగేశ్వరుడు

- రేపటి నుంచి మాఘం అమావాస్య ఉత్సవాలు
- 5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్ భీమేశ్వరాలయంలో శనివారం నుంచి మాఘం అమావాస్య ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. 5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. ఇక్కడికి వస్తే అనుకున్న కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఆలయాన్ని భీముడు నిర్మించాడని పెద్దలు చెబుతున్నారు. మాఘం అమావాస్య సందర్భంగా భక్తులు 21న నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వయంభూలింగేశ్వరుని దర్శించుకుంటారు. తాడ్వాయి మండలం నుంచే కాకుండా లింగంపేట్, గాంధారి, భిక్కనూరు, మాచారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానునాన్రు. కామారెడ్డి, మెదక్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

షిరిడీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



లింగంపేట: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కొట్టూరి లక్ష్మినారాయణ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కామారెడ్డి రూరల్: మండలంలోని ఉగ్రవాయి శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిరంలో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు విజయ్‌కుమార్, సర్పంచ్ జూకంటి సుమిత జనార్దన్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్, మల్లయ్యసార్, పొన్నాల నర్సింలు, జగదీశ్వర్, వీరప్ప పాల్గొన్నారు.

26న అక్షరభ్యాసం

కామారెడ్డి అర్బన్: వసంత పంచమి సందర్భంగా 26న కామారెడ్డి శ్రీశారదా మాత ఆలయం, ఇల్చిపూర్ శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయాల్లో అక్షరభాస్యం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధులు వెల్లడించారు.

సంక్షిప్తం

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

కామారెడ్డి రూరల్: ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలని మండల పంచాయతీ అధికారి మలహరి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని చిన్నమల్లారెడ్డి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి మౌనిక, కారోబార్ శ్రీనివాస్‌లు ఉన్నారు.

తపాల బీమా ఎంతో ఉపయోగం

నిజాంసాగర్(జుక్కల్): తపాల బీమా సదుపాయలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ కామారెడ్డి సబ్ డివిజన్ అధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంతో పాటు అచ్చంపేట మోడల్ పాఠశాలలో తపాల బీమా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో అన్నదానం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి వీక్లీ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం బీజేపీ నాయకుడు ఎంజీ వేణుగోపాల్‌గౌడ్ యువసేన ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి మార్కెట్‌కు వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతల రమేష్, జులూరి సుధాకర్, లడ్డు రమేష్, నిట్టు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పని వేళల్లో మార్పు

బాన్సువాడ రూరల్: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం పనివేళల్లో మార్పు చేసినట్లు గ్రంథపాలకుడు సుధాకర్ తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 7 గంటల వరకు గ్రంథాలయం తెరిచి ఉంచనున్నట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తాబాది గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో పూర్తిస్థాయి సీట్లతో పాటు ఏడు నుంచి పదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. ఫిబ్రవరి 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల కోసం దరఖాస్తులు

కామారెడ్డి అర్బన్: బెస్ట్ అవైలబుల్ పథకం కింద 2022-23 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి, ఐదో తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులను చేర్చుకునేందుకు గుర్తింపు పొందిన పాఠశాలలు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల పాఠశాలల యాజమాన్యాలు కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

తాడ్వాయి/రాజంపేట /నాగిరెడ్డిపేట / కామారెడ్డి అర్బన్ : తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్‌ను తాడ్వాయిలో తహసీల్దార్ వెంకటేష్, రాజంపేటలో తహసీల్దార్ టి.శాంత, నాగిరెడ్డిపేటలో ఎంపీపీ రాజ్‌దాస్ గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా టీఆర్‌టీఎఫ్ కు సంబంధించిన క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.రాజు ఆవిష్కరించారు.